
# ఇదేమిటి?



చావా శివకోటి

నూకాలమ్మది నిడమర్తి.

నిడమర్తిచిరుపల్లె. టౌనుకు ఇరవై కిలోమీటర్ల దూరంగా వుంది.

పదహారు కిలోమీటర్ల వరకూ- రోజుకో బస్సు చొప్పన-అదీ ప్రయివేట్ సర్వీసు ఒకటి వచ్చిపోతూనే ఉంటుంది. ఆ సర్వీసు బస్సు ఒక పుష్పక విమానం లాంటిది. దానికి ఉన్న సీటింగ్ కెపాసిటీ ఎంతో వివరాలు తెలీదు గాని, వంద జనాభాకు లోపు ఏ ట్రిప్పులోనూ అది చేరవేయకుండా ఉండలేదు. బస్సు లోపల ఎందరు కూర్చుని ఉంటారో తెలీదు గానీ- పైన మాత్రం కాలుమోపే సందులేకుండా నిండుగా కూర్చుని ప్రయాణం చేస్తుంటారు.

అయితే పదహారో కిలోమీటరుదాకానే ఈ బస్సు ప్రయాణం. అక్కడి నుంచి నాల్గు కిలోమీటర్లూ కాలిసడకన వెడితేనే గాని నిడమర్తి చేరలేం. దిగిన ఇరవై-పాతిక మందీ నిడమర్తివాళ్ళే వుంటారు గనుక, బిక్కు బిక్కు మంటూ నడవాల్సిన పనే లేదు. పదిమందితో ప్రయాణం గదా! హుషారుగా ఉంటుంది.

నూకాలమ్మ పుట్టిందా గడ్డమీదే.

పదహారణాల పల్లెటూరది.

ఊరు ఊరంతా కలిపినా - నలభైలోపే ఉంటుందా గడప.

అంతా చిన్న రైతులు.

వాళ్ళు టౌనుకు రోజూ ప్రయాణం చేయడానికి ఒక కారణముంది. ఇక్కడ కూరగాయల, ఆకుకూరల పంట ఎక్కువ. పాడి కూడా సమర్థంగా వుంది. అందుకే కూరగాయల తట్టలూ, పాలబిందెలూ-బస్సు ఎక్కుతుంటాయి.

నూకాలమ్మకు వయసు వచ్చీ రావటంతోటే తండ్రి దానయ్య హరీమన్నాడు .

పెళ్ళి చేయాలి అనుకుంటుండగా అమ్మకూడా పోయింది. దాని చావుతో నూకాలు పెళ్ళి ఆగిపోయింది. అమ్మమ్మా, నూకాలమ్మా మిగిలారు ఇంట్లో. ఉన్న ఎకరంలో బావీ - ఏతామూ వుంది. దాని క్రింద కూరగాయలు పండటం మూలాన - గంపెత్తుక వెళ్ళక తప్పలేదు.

అట్టా మొదలయింది నూకాలమ్మ టౌను ప్రయాణం.

ఒక నాయరు భోజన హోటలును మాట్లాడుకొని- పాలూ, కాయగూరలూ-రోజువారీగా చేరుస్తుండేది. హోటలోళ్ల విసరేవిసుర్లూ, వయసులో ఉన్న వంటిని ఆబగా చూసే కళ్ళూ- కొంత చికాకునూ, కొంత ఆనందాన్నీ తెలియకుండానే ఇచ్చేవి. సరుకు మాష్టరు ఒకనాడు గిన్నెల్ని కడిగి లోన పెడుతుంటే-భుజం మీద చేయివేసాడు. చేతుల్లోని గిన్నెల్ని నేలపై జారవిడిచి - విల్లుని వెనక్కి తిరిగి చాచి లెంపకాయిచ్చింది. వాడెవడికీ చెప్పకోలేదు పాపం! నూకాలుకు ఆ సంగతి ఎవరికీ చెప్పే అవకాశం రాలేదు. కాని - నూకాలమ్మ ఓక ఆడపిల్ల కనిపిస్తే జరిగేదేంటో అర్థం చేసుకొని అమ్మమ్మతో సిగ్గు విడిచి చెప్పింది- "అమ్మమ్మా నాకు పెళ్ళి చేసెయ్యవే" అని. ముసల్ది మెటికలు విరచుకొని "నా అమ్మే" అని-పెళ్ళికి ప్రయత్నం చేసింది. ఉన్న ఎకరాన్ని అమ్మింది. ఎండల్లో పెళ్ళి చేసింది.

ఉన్న ఊరి సంబంధం కనుక ఇల్లు మారాల్సి వచ్చింది నూకాలుకు.

నూకాలమ్మ భర్త పేరు వరాలు. ఎర్రగా బుర్రగా బాగానే ఉన్నాడు. చూసేవాళ్ళకు ముచ్చటగా కనిపించాడు పెళ్ళిలో.

మంచి రోజు చూసి కాపరానికి కబురెట్టింది ముసల్ది.

మొదటి రాత్రి-

వరాలు మగడు గదా. మగాడు కనుక కొంచెం సిగ్గు పడింది నూకాలు.

కోర్కెలు ఎంత వెలరేగినా చూస్తూ ఊర్కుంది.

వరాలు మాత్రం మీద చేయి వేయలేదు. వడి మంచంలో బాసా పెట్లేసుకొని కూర్చున్నాడు. ఇకనేమో-ఇకనేమో అని తెల్లారిందాకా చూసినా అప్పూ లేదు, ఉప్పూ లేదు. పొద్దుటే బయటకొచ్చేటప్పుడు "ఏందిరా" అని అడగాలనుకుంది. కాని ఎందుకో నోరు పెగల్లేదు.

రెండో రాత్రి- బాసా పెట్లేసుకుని మాత్రం కూచో లేదు వరాలు. పడుకున్నాడు. ఇదేదో వరసలోనే ఉన్నాడనుకుంది గదిలోకి రాగానే. కానీ- క్రితం రాత్రి జాగారం చేసాడుగదా, మంచమెక్కగానే నిద్ర పట్టింది.

ఇక మూడోనాడు-

హుషారుగా లోనికొచ్చి మంచం మీద పడుకొని నూకాలు భుజాల మీద చేతులేసి దగ్గరికి తీసుకొని

# స్నేక్ వాకింగ్

ఆడవాళ్ళ కంతా తెలుసు
అందుకే నిమ్మళంగా కూర్చుంటారు
బస్సులమ్మటా రోడ్లమ్మటా కళ్ళు తిప్పుతూ తిరగరు
ప్రేమకోసం పెళ్ళికోసం వాకిళ్ళు తెరుచుకు కూర్చోరు

మగవాళ్ళం మనమే కంగారు పడిపోతూంటాం
ఉదయం పేపర్లో ఏ నగ్న సౌందర్యాన్ని చూసో
ఏ ఇంగ్లీషు సినిమాలోని
సిగ్గుల్ని విడిచిన సతి భంగిమల్ని చూసో
గుండెల్ని బిగబట్టుకుంటాం
పర్సులోనూ పరుపులోనూ చదూతున్న పుస్తకంలోనూ
ఫోటోల్ని దాచుకుంటాం స్మృతుల్ని వేపుకు తింటాం
వ్యాయామ శాస్త్రాల్ని యోగాసనాల్ని పఠిస్తూ
స్వప్నంలో స్ఖలిస్తాం
దిండు దిండుకూ మధ్య శ్రమిస్తాం

మగవాళ్ళం మనమే తొందర పడిపోతూంటాం
మత్తుకీ మంటకీ చలించిపోతాం
కాటుక కళ్ళకీ కాంక్షకీ నీరై ప్రవహిస్తాం
వాళ్ళకి వాళ్ళమ్మలూ అమ్మమ్మలూ'చెప్పేసే వుంటారు:

సాగరాల మరుగు సరాగాలన్నీ
ఒకటేనన్న అనుభవ సారం
కంప ప్రకంపనాల మధ్య వొలికే రిరంసలోని
తిరుగులేని బింబ ప్రతిబింబ రహస్యం
మన నాన్నలు మనకేం చెప్పరు
రోడ్లమీద కట్టు గుడ్డలతో వదిలేస్తారు
చెప్పులు కొనిపెడతారు చిక్కులు తలపెడతారు
చివరికే పెద్దింటి రబ్బరు బొమ్మకో మనల్ని
"హైవే"లో అమ్మేస్తారు
అర్థంకాని తమకంలో అడుగులేని గంగాళంలో
మనమే బొంగరంలా తిరుగుతూ ఉంటాం

ఆడవాళ్ళకంతా తెలుసు
అందుకే గుమ్మాల్లోంచి చూపుల్ని పారేస్తూ
చీరలు సద్దుకుంటూ వుంటారు
చెదిరిపోతున్న మనసులతో
కరిగిపోతున్న మనుషుల్ని చూస్తూ
లోలోపలే పకపకా
నవ్వుకుంటూ వుంటారు

(శ్రీమతికి క్షమాపణలతో—)

—డాక్టర్ సుమనశ్రీ

చాలా ప్రయత్నాలు చేశాడు. రొప్పూ చమటా వచ్చింది తప్ప, నూకాలుకు జరిగిందేమీ అర్థం కాలేదు. తిరిగి పక్కదిగి బాసా పెట్లేసాడు. శరీరమంతా వణుకు, అంతులేని భయమూ తెల్లవార్లూ అతన్ని ఉక్కిరి బిక్కిరి చేసినాయి. ఈ స్థితి నూకాలుకు నరకాన్ని చూపింది.

తట్టుకోలేక వలవలా ఏడ్చింది.

మొత్తుకుంది.

వరాల్ని బ్రతిమాలింది, రెచ్చగొట్టింది, కవ్వించింది- వేడి వస్తుందేమోనని చూసింది.

చలనం కనిపించలేదు.

అమ్మమ్మ దగ్గరకొచ్చి -తెగబడి కులం పంచాయితీ పెట్టించింది.

మగతనం లేనోడు ఆడదానికి మొగుడెట్లాగవుతాడు?

అసలు ఈ సంగతి తెలిసిన తరువాత నూకాలు మెళ్ళో తాళి ఎందుకు కట్టినట్టూ? అని ప్రశ్నించి, చీకొట్టి, వెయ్యి రూపాయిలు యిచ్చేసి- రెండొందలు త్రాగి- ఎనిమిదొందలు నూకాలుకి ఖర్చు క్రింద ఇచ్చి పొలిమేర బండకాడ తాళి విప్పేయించారు.

నెల తిరగకుండానే మళ్ళీ పెళ్ళయింది నూకాలుకు.

నూకాలు మారుమనువు మగడిది పట్నం- అదే టౌను.

కాపరానికి అక్కడికే పోయింది.

వాడ్నొదిలుండలేక అమ్మమ్మను కూడా మరచి పోయింది.

మగడు మార్కెట్టు ఆఫీసులో ప్యూను. పొద్దున ఎనిమిదింటికెళ్తే రాత్రి ఎనిమిది కొట్టినాకనే ఇంటి కొచ్చేది.

నూకాలుకు ఊర్కే ఇంట్లో కూర్చోవడం బాగనిపించక ఇంటికెదురుగా వున్న పెద్దాఫీసరు గారింట్లో పనికి కుదిరింది. నెలకు అరవై రూపాయిలు.

పెద్దాఫీసరుగారి పేరు సుబ్రమణ్యంగారు.

ఆయనకు ఇద్దరు ఆడపిల్లలూ, ఇద్దరు మగ సంతానం.

ఆడాళ్ళేమో- పెళ్ళిళ్ళయి కాపరాలకెళ్ళారు.

మగాళ్ళు చదువుతున్నారు. పెద్దాడు తొమ్మిది, చిన్నాడు ఆరు.

నూకాలుకు ఈ పని కాలక్షేపంగానూ, ఒంటరి బతుక్కు చేదోడుగానూ అనిపించింది.

సుబ్రమణ్యంగారూ-ఆయన భార్య'గంగ' చాలా మంచి మనుషులు.

ఇంటి పని పూర్తయ్యాక కూడా ఆయమ్మ వెంటనే ఉండేది నూకాలు ఎదిగిన బిడ్డలా. "మొగుడ్నీ, మొద్దునూ చూసుకొనే పని లేదట్నే వెర్రి మొఖమా! నిన్ను చూడబోతే ఆడ్ని వదిలేసి నాతో కాపురం ఉండేలాగున్నావు" అనేది గంగమ్మ తల్లి ఆప్యాయంగా- ఇంటి ధ్యాస లేకుండా ఉంటున్న నూకాల్ని చూసి.

ఒకనాడు సుబ్రమణ్యంగారీ మాట విని- "ఇదిగో గంగా దాన్ని చూసి నన్ను వదిలేయటం అన్యాయమోయ్. అట్టాంటిదేం కుదరదు"అన్నారు నవ్వుతూ.

అట్లా రోజులు క్షణాలులా గడచిపోతున్నాయి నూకాలుకు.

ఇంటికాడ మగడూ అంతే.

నూకాలు అదృష్టవంతురాలు.

ఆడు రాత్రి ఎనిమిది అయినాక వచ్చి-ఇంత తిని సిల్కోసుకొని, సీలు దొరికితే సినిమాకు తీసుకెళ్తా ఉండేవాడు. సినిమా కుదరదు అనుకున్ననాడు మంచ మెక్కి ఊపిరి సలపనిచ్చేవాడు కాదు. తెల్లారగట్ల లేచి ఆడ్ని పనికాడికంపి, గుడిసెకు తాళం వేస్తే మళ్ళీ ఆడొచ్చే ఏళకే తాళం తీసేది .

ఇట్లా నాలుగు నెలలు గడచినాయి.

ఒకనాడు-

నూకాలు మగణ్ణి మార్కెట్టుకు తోలి సుబ్రమణ్యం గారింటి కెళ్ళేసరికి ఒక ఆడకూతురు కుందనపు బొమ్మలాంటిది గంగమ్మగారింట తిరుగుతూ కనిపించింది. నూకాలు రావటాన్ని కనిపెట్టి అడక్కముందే చెప్పింది "మా పెద్దమ్మాయి వచ్చిందే" అని.

అటుగా వస్తున్న సుబ్రమణ్యంగారు "అదే ఎందుకొచ్చినట్టూ?" అన్నాడు.

తల్లీ బిడ్డలు మాటా పలుకు లేకుండా నిల్చుండిపోయారు.

ఇదేదో తిరకాసనిపించింది నూకాలుకు.

ఆయనేమో కోపంగా వెళ్ళిపోయాడు.

ఇంటిపని పూర్తి చేసి తీరుబాటుగా కూర్చుని బియ్యంలో రాళ్ళేరుతున్న గంగమ్మగారి దగ్గర కెళ్ళి చతికలబడింది నూకాలు. పెద్దమ్మాయి పుస్తకం చదువుతూ పడుకొని ఉంది పడమటింట్లో.

"అల్లుడుగారు రాలేదేం" కొంచెంసేపాగి

"రాడట" అంది గంగమ్మ.

'ఏం' అని అడగాలనిపించినా అడగలేక పోయింది. కాని 'ఎందుకు?' అన్నట్టుగా చూసింది.

ఇక తప్పదనుకొని, "ఇదిగో నూకాలూ! మా సుగుణకు పెళ్ళినాడే అల్లుడంటే ఇష్టంలేదే! ఇంజనీరనీ, ఇలాంటి సంబంధం తేలేమనీ పెళ్ళి కుదిర్చితే మాటాడక పెళ్ళయితే చేసుకుంది. కాపరానికీ వెళ్ళింది. ఇది రెండో ఏడు. అంతా మరచిపోయి దోవన పడిందనుకున్నాను. సుగుణకు అతడంటే ఇష్టంలేదన్న సంగతి అతనికెలా తెల్సిందో ఏమో? అప్పటి నుంచీ మొదలయింది రగడ.'ఇష్టం లేనివాడితో కాపురం వద్దు. వెళ్ళు' అంటున్నాడు. అప్పటినుంచీ ఇంటికి ఆలస్యంగా రావటం, త్రాగటం- మరీ సోయి లేనప్పుడు మాత్రం పక్కలోకి బలవంతంగా గుంజుకొనడం....

గొంగళి పురుగును చూసినట్టుగా చూడటం చేస్తున్నాడట. ఆర్నెల్ల నుంచీ ఓపిక పట్టి

## కాలమ్ దాటని కథ

సాయంత్రం నాలుగు గంటలయింది. వాల్తేరు స్టేషన్‌లో బొకారో స్టీల్ సిటీ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణం చేయబోయే ప్రయాణీకులు, వాళ్ళని సాగనంపడానికి వచ్చే జనంతో సందడిగా వుంది. ఎంతైనా ప్లాట్‌ఫారం వాతావరణం విచిత్రంగా వుంటుంది.. ప్లాట్‌ఫారంమీద కదలబోయే ఆ బండికి 'పద్మశ్రీ' అవార్డ్ ఇవ్వవచ్చు. ఎందుచేతనంటే, అది సుఖదుఃఖాలను సమానదృష్టితో భరిస్తుంది. భారాన్ని మోస్తుంది. ఆ బండి ఎక్కబోయే వారి ముఖ కవళికలు పరిశీలిస్తే, కొందరు దుఃఖంతో



### స్టీల్ ఎక్స్‌ప్రెస్

విచారంగా వుంటారు. మరికొందరు ఏదో ఆనందాన్ని వెలిబుచ్చుతూ వుంటారు.

ఆ వాతావరణాన్ని పరిశీలిస్తున్న హరీష్ దృష్టి ఒక కంపార్ట్‌మెంట్ మీద పడింది. అక్కడ ఒక పెంకి కుర్రమూక వాళ్ళ స్నేహితుడ్ని సాగనంపడానికి వచ్చి నట్టున్నారు. వాళ్ళ కిటికీ ప్రక్కనే మరో కిటికీ దగ్గర ఇద్దరు బోర్న్‌విటా పర్సనాలిటీ స్త్రీలు మరో సాగనంపే కేసులో వచ్చి, కిటికీమీద తమ బరువయిన చేతులు ఆన్చి లోపల వున్నవాళ్ళ అత్తతో 'జంతికలు' అనే సబ్జక్ట్ మీద మాట్లాడుతున్నారు.

హరీష్ దగ్గరలో వున్న ఈ కంపార్ట్‌మెంట్ మొత్తం మీద ఈ రెండు సాగనంపే సీనులు అతడ్ని ఆకర్షించాయి. ఇంతలో రైలు కదిలే సమయం ఆసన్నమయింది. గార్డ్ విజిల్ వినిపిస్తోంది. గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. డ్రైవర్ కూడా జండా వూపుతున్నాడు. అయినా రైలు ఎంతకీ కదలకపోవడం చూసి, విసిగిన ఆ ఇద్దరు బోర్న్‌విటా మహిళలు వాళ్ళ అత్తతో "ఏంటే! సిగ్నల్ ఇచ్చినా, గార్డ్ విజిల్ వేసినా, రైలు ఇంకా కదలదేమే?" అని తమ సందేహాన్ని వెలిబుచ్చారు.

అది విన్న ప్రక్క కిటికీ దగ్గర వున్న కుర్రమూకలో నుంచి ఒకడు "మీరిద్దరూ ఆ కిటికీ మీదనుండి చేతులు తీయండి, రైలు అదే కదులుతుంది" అని సమాధానం ఇచ్చాడు. ఆ పెంకి సమాధానం విన్న బోర్న్‌విటా స్త్రీలకి కళ్ళు ఎర్రబడ్డాయి. రైలు కూత ఇచ్చి ప్లాట్ ఫారం వదిలింది.

పై సీను చూసి నవ్వుకుంటూ హరీష్ ప్లాట్‌ఫారం ప్రక్కనే వున్న తన క్వార్టర్‌కి కదిలాడు.

—ఎ.ఆర్. స్వామి

బతిమాలి, మరీ మితిమీరిపోయిం తరువాత సహించ లేక 'వెళ్తున్నాను. ఇక రాను' అని చెప్పి వచ్చిందట. ఇక అక్కడికి పోదట. ఏం చేయాలో ఏమో తోచి చావడం లేదు. అతని మూర్ఖత్వానికి చావాలో? దీని అభిమానానికి చావాలో? పరువు కోసం చావాలో? అర్థం కావడం లేదే!" అని కంట తడిపెట్టింది.

"అమ్మగోరూ! మరీ అంత గిట్టకుండా ఉంటే ఇట్టమయినోడ్ని చూసి ముడేత్తే పోలా?" అంది నూకాలు తేలికగా.

ఆశ్చర్యంగా చూసి "మా ఇంట్లో ఏడు తరాలలో ఎప్పుడూ ఆడపిల్ల గడపదాటి రాలేదే. నిప్పులాంటి వంశం. అయినా ఆడపిల్లకు మళ్ళీ పెళ్ళా? ఛీ- నీ నోరు పడ. తెలిసే వాగుతున్నావా?" అంది కోపంగా.

అర్థంకాక అవాక్కయి పోయింది నూకాలు. ఆ మీదట ఆలోచించి- ఆళ్ళ కొంపల్లో ఒకసారి పెళ్ళయితే ఇక అంతే గనక మారుమనువు మాట తప్పు. ఇట్టమున్నా, లేకున్నా చచ్చినట్టు గుట్టుగా ఉంటేనే పరువూ ప్రతిష్ఠా, లేకపోతే చెడిపోయినట్టు లెక్క. ఇదేం విడ్డూరం? ఇష్టంలేని మగడితో కాపురం ఎట్టా చేత్తది?! అనుకుంది లోన.

పది రోజులయినా తిరగకుండానే సుబ్రమణ్యంగారు సుగుణను బలవంతంగా తీసుకెళ్ళి ఇష్టంలేని మగడి దగ్గర వదిలేసి వచ్చాడు.. అరచి గోల చేసిన ఆ పిల్లే- వెళ్ళింది చివరకు.

ఒక ఆదివారం మధ్యాహ్నం- అన్నాలు తిని కూర్చున్న వేళ ఒక కారు వచ్చి ఇంటి ముందు ఆగింది. ఒక ఆడకూతురు పెట్టెబేడతో దిగింది కారులో నుంచి.

"ఇప్పుడేనా రావటం? అల్లుడేడి?" అనడిగాడు సుబ్రమణ్యం- బయటకొచ్చి వస్తున్న బిడ్డను చూసి.

"నేనొక్కదాన్నే వచ్చాను. ఆయన రాలేదు" అంది నిర్మల.

'ఈ నిర్మలే గంగమ్మగారి చిన్నకూతురు' అనుకుంది నూకాలు.

"శెలవు దొరకలేదా?" అని అడిగింది గంగమ్మ తల్లి కూతురును.

"పోలీసు ఉద్యోగాలకు శెలవలూ పాడు గూడా ఉంటాయా" అంది కోపంగా.

వారం రోజుల తరువాత కూడా నిర్మలమ్మ కదల లేదు; పోలీసాయన రానూ లేదు; కాగా పోగా ఈ వారం రోజులలో కొత్త విషయం తెలిసింది- ఈయమ్మను పోలీసాయన శారీరకంగా నానారకాలుగా బాధ పెడుతున్నాడట. పైగా ప్రమోషను కోసం పై ఆఫీసరుతో వెళ్ళి రమ్మని బలవంతం కూడా చేసాడట. నేను పోను అని ఎదురుతిరిగితే బూటుపాదంతో తన్ని, కాలుతున్న సిగరెట్టు నడీపు మీద రెండు మూడు చోట్ల అంటించాడట.

తల్లికి చూపించుకొని ఏడ్చింది బిడ్డ. ప్రమోషన రానిదే నీతో కాపురం కుదరదని ఖచ్చితంగా చెప్పాడట. ఏం చేయాలో తోచక పుట్టింటికి ప్రయాణం కట్టింది నిర్మల.

పెద్దది వెళ్ళనైతే వెళ్ళింది. కాని ఇది చచ్చినా పోను అంటూంది. విడాకులు ఇవ్వటం మినహా గత్యం తరం లేదని మొండికేసింది.

విడాకులు అన్నమాట రానటానికి వీలు లేదని సుబ్రమణ్యంగారు చెప్పాడు. అయితే ఏది ఏమైనా కాపురం కుదరదని ఖచ్చితంగా చెప్పింది నిర్మల.

'అట్టాటోడితో కాపురానికంపటం ఛ-ఎంత సిగ్గు చేటు?' అనుకుంది నూకాలు.

ఇదిట్లా ఉండగా ప్రక్కింటి చంద్రం కథ రచ్చ కెక్కింది.

ఈ చంద్రంగారి భార్య పేరు రమ.

వారికి పెళ్ళయి నాల్గు సంవత్సరాలు దాటింది.

పెళ్ళికి ముందు నుంచే రమకు సీనుతో సంబంధం వుంది. ఈ సీను చిన్ననాటి స్నేహితుడు.

అయితే-

రమ చంద్రంతోటే ఉంటుందట కానీ -సీనును వదలదట.

ఇది కుదరదన్నాడట చంద్రం.

"కుదరాల్సిందే - కొత్తసేచీలయితే రావు" అంది రమ మొండిగా. దాంతో బజార్నపడ్డారు.

ఈ మూడు సంగతులూ మగడికి చెప్పింది నూకాలు.

అంతావిని- "అయితే అసలు నువ్వేమంటావు?" అన్నాడు దగ్గరికి తీసుకుంటూ.

"ఆగెహె! లేడికి లేచిందే పరుగట" అని విసుక్కుని, వెంటనే ప్రసన్నంగా మారి మగడి భుజాల మీద చేయివేసి "మావా! ఏదెట్టున్నా మనసొక చోటా, మను వొక చోటా కుదురుతదంటావా?" అంది అమాయకంగా చూస్తూ.

"ఇది లోకమే పిచ్చి మొఖమా! అన్నీ కుదురుతాయి. మనుషులందరికీ న్యాయం ఒక్కటే గదా! అయినా మనిషి అంతస్తును పట్టి అక్కడక్కడా న్యాయం మారుతూనే వుంటుంది. ఒక్క సంగతి చూడు. నువ్వు మొదట్నోడ్ని వగ్గేసేకదా నన్ను కట్టుకుంది. మనం సుఖంగానే ఉన్నాం కదా! నువ్వు మొదటోడితోనే ఉంటే ఎలా గుండేదానివి? మన తరగతిలో ఇది తప్పు కాదు. ఇష్టమైతేనే కలిసి ఉంటాం మనం. పెద్దోళ్ళు అట్టాగాదు. ఆళ్ళకు పెళ్ళి ఒక్కసారయితే ఇక మారదు. తప్పు జరిగినా, నష్ట జరిగినా ఇక అంతే. పరువూ-ప్రతిష్ఠ అనేవి అడ్డం వస్తవి. ఇట్టం గాకపోయినా - తాళి మెళ్ళో పడితే ఆడేగతి. ఈడికయినా అంతే. పెళ్ళితోనే ముడెట్టుకోవాలి అన్నీను.

"ఈ పరువూ-ప్రతిష్ఠ అని పాకులాడేవాళ్ళు లోకం దృష్టిలో పడకుండా ఎన్ని తప్పులు చేసినా ఫరవాలేదు. వాళ్ళ ప్రతిష్ఠ దెబ్బతినదు గదా! 'విడాకులు ఇవ్వమని' న్యాయంగా అన్నా- తీర్పు వచ్చినా- దీన్ని మాత్రం చచ్చినా ఒప్పుకోరు.

వాళ్ళ పరువు వెలి వేసుకుంటారు."

అయోమయంగా చూసింది నూకాలు-మగడు చెప్పిందానికి.

ఇంకా అర్థమయ్యేట్టు చెప్పటం కుదరక "ఇగో ఇక ఇదింతేనే. నిద్ర వస్తాంది. బేగి పక్కెక్కు" అని చెయ్యి పట్టుకున్నాడు.

అలా ఆలోచిస్తూనే మంచమెక్కింది నూకాలు.